ప్రభాతవార్త
కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 07 జూలై 2026

## బాలికలకు ప్రాథమిక ఉచిత ఆరోగ్య సేవలు

### డాక్టర్ చంద్రశేఖర్



**పీలేరు జూలై 6 ప్రభాతవార్త:** నేటి వ్యాధులు లేని బాలిక రేపటి మేలైన ప్రతిభకు మూలం అని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ బాలికలకు భరోసా ఇచ్చారు. పాఠశాల ఆరోగ్య విద్య కార్యక్రమంలో భాగంగా పీలేరు పట్టణములోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహములో ఉచిత వైద్య ఆరోగ్య సేవలు వారి బృందంతో కలిసి ఇచ్చారు. డాక్టర్ చంద్రశేఖర్ పిల్లలతో మాట్లాడుతూ విద్యార్థుల్లో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి మంచి జీవన నైపుణ్యాలతో పాటు , కన్ను ,చెవి,గొంతు ,దంత సంరక్షణకై ముందస్తు అవగాహన అవసరమని, తీసుకునే పిండి పదార్థాలు,మాంసకృతులు,క్రొవ్వులు,విటమిన్ లు,మినరల్స్ లభ్యమయ్యే ఆహార పదార్థాలు విరివిగా తీసుకోవాలని,ఇవన్నీ మీ వసతి గృహములో తీసుకునే ఆహారపదార్థాల్లో విరివిగా లభ్యమవుతాయని డా:చంద్రశేఖర్ బాలికలకు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఇఒ కొండయ్య, పర్యవేక్షకుల నాగమ్మ ,లక్ష్మి ఏఎన్ఎం,రెడ్డెప్ప, సిహెచ్ఓ చంద్రకళ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాతల సాయం కోసం తల్లిదండ్రుల వేడుకోలు



**మైదుకూరు, జూలై 06, ప్రభాతవార్త:** తీవ్రమైన అనారోగ్యంతో మైదుకూరు మండలం పప్పునపల్లెకు చెందిన న్నారి కొండెపోగు రక్షి త (4 సం. 9 నెలలు) హైదరాబాద్‌లోని రెయిన్‌బో చిల్డ్రన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది.వైద్య పరీక్షల ప్రకారం పాపకు తీవ్రమైన ప్యాంక్రియాటైటిస్ సోకింది. ప్యాంక్రియాస్ వద్ద పెద్ద సూడోసిస్ట్ ఏర్పడింది. రోజురోజుకూ ఈ సిస్ట్ పరిమాణం 150 సీసీకి పెరుగుతుండటంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోందని వైద్యులు తెలిపారు. తల్లిదండ్రులు కుటుంబ పరిస్థితులు "రెక్కాడితే గాని డొక్కాడని మా పరిస్థితిలో పాప వైద్య ఖర్చుల భారాన్ని మేము మోయలేకపోతున్నాం. దాతలు పెద్ద మనసుతో స్పందిం తోచిన ఆర్థిక సహాయం అందించి మా న్నారిని దక్కించాల్సిందిగా చేతులు జోడిం వేడుకుంటున్నాం" అని చిన్నారి తండ్రి రమేష్ కన్నీటి పర్యంతమయ్యారు. సహాయం అందించాలనుకునే వారి కోసం అకౌంట్ వివరాలు కొండెపోగు రమేష్ అకౌంట్ నంబర్: 37368169159 బ్యాంక్: SBI IFSC కోడ్: SBIN0003750 ఫోన్ పే/గూగుల్ పే:

# 30 ఏళ్ల నిరీక్షణకు తెర..

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో గ్రామాలకు రోడ్డు - ప్రజలకు బసు..!
### మాటల్లో కాదు... చేతల్లో అభివృద్ధి!
### ప్రజల కలను నిజం చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి, జూన్ 07, ప్రభాతవార్త**

మూడు దశాబ్దాల నిరీక్షణకు ముగింపు పలికి చరిత్ర సృష్టించారు!అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గ పరిధిలోని బెస్తపల్లి నుంచి కాయలు వాండ్లపల్లి వరకు దాదాపు 30 సంవత్సరాలుగా రహదారి సౌకర్యం లేక గ్రామ ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన !! క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ప్రత్యేక చొరవతో రూ.1.39 కోట్ల వ్యయంతో తారు రహదారి నిర్మాణం చేపట్టి ప్రజల మూడు దశాబ్దాల కలను సాకారం చేశారు.అంతేకాకుండా, బెస్తపల్లి నుంచి పోలిమేరపల్లి వరకు ప్రత్యేక తిశిళీళిగిది బస్సు సేవను ప్రారంభించడం ద్వారా విద్యార్థులు, రైతులు, మహిళలు, ఉద్యోగులు, గ్రామ ప్రజలకు ఎంతో ఊరటనిచ్చారు. గతంలో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు ఎన్నో కష్టాలు పడిన విద్యార్థులకు ఇప్పుడు సమయానికి, సురక్షి తంగా ప్రయాణించే అవకాశం కలిగింది. గ్రామ ప్రజలకు కూడా ప్రభుత్వ బస్సు సౌకర్యం అందుబాటులోకి రావడంతో రాకపోకలు మరింత సులభతరమయ్యాయి.మూడు దశాబ్దాలుగా రోడ్డు, బస్సు సౌకర్యం కోసం ఎదురుచూసిన ప్రజలకు ఈ రోజు పండుగ రోజు అయింది. ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడిన గ్రామ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి గ్రామస్థులు, విద్యార్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించే నాయకత్వం ఎలా ఉంటుందో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మరోసారి నిరూపించారు. అభివృద్ధి అనేది కేవలం హామీలతో కాదు, ప్రజలకు ఉపయోగపడే పనులతో కనిపించాలని చూపిస్తూ గ్రామాల అభివృద్ధికి కొత్త దిశను చూపిస్తున్నారు. ప్రజల కష్టాలను తన బాధ్యతగా భావించి పనిచేస్తున్న మంత్రి గారికి గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండిపల్లి పెద్దిరెడ్డి సింగల్ విండో అధ్యక్షుడు కోపూరు శివయ్య నాయుడు యూనిట్ ఇంచార్జి మల్లికార్జున ఐటీడీపి మండలం కన్వీనర్ అందగలరామయ్య పొలిమేరపల్లి బూత్ కన్వీనర్ రవీందర్ రెడ్డ. బోనుమల్ల టిడిపి అధ్యక్షుడు రమణారెడ్డి. మారం రెడ్డి రాజశేఖర్ రెడ్డి డీలర్ ఉదయారెడ్డి. శంకర్ నాయుడు. గంగిరెడ్డి. రేపన రెడ్డిసేఖేర్. రేపున గోపాల్. ఉల్లెత్తుల రెడ్డి శేఖర. రెడ్డయ్య. శ్రీనాద్. నరసింహారెడ్డి. టిడిపి కార్యకర్తలు మండిపల్లి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



### పులివెందులలో ..

## పెను ప్రమాదం తప్పింది

### స్కూల్ బస్సుకు రెండు టైర్లు ఊడి కలకలం
### 30 మందికిపైగా విద్యార్థులతో వెళ్తున్న బస్సు వేగం తక్కువగా ఉండటంతో ప్రాణాపాయం తప్పిన ఘటన




**పులివెందుల, జూలై 6, ప్రభాతవార్త :** పులివెందుల పట్టణంలో సోమవారం ఓ స్కూల్ బస్సుకు సంబంధించిన ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసింది. విద్యార్థులను ఎక్కించుకుని వెళ్తున్న స్కూల్ బస్సు మార్కెట్ యార్డు సమీపంలోని స్పీడ్ బ్రేకర్ వద్దకు చేరుకోగానే ఒక్క సారిగా వెనుక భాగంలోని రెండు టైర్లు ఊడిపోయాయి. ఆ సమయంలో బస్సులో 30 మందికిపైగా విద్యార్థులు ఉన్నారు.అయితే బస్సు తక్కువ వేగంతో ప్రయాణి స్తుండటంతో డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి వాహనాన్ని అదుపులోకి తీసుకురావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. దీంతో విద్యార్థులంతా సురక్షితంగా బయటపడగా, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ ఘటనతో స్కూల్ బస్సుల నిర్వహణ, ఫిట్‌నెస్‌పై మరో సారి ప్రశ్నలు తలెత్తుతున్నా యి. విద్యార్థుల ప్రాణాలకు సంబంధించిన వాహనాల నిర్వహణలో యాజమాన్యాలు నిరక్ష్యం వహించకూడదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల బస్సులకు క్రమం తప్పకుండా ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహిస్తున్నారా? వాహనాలు రోడ్డు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా? అనే విషయాలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే తమ పిల్లలు ప్రయాణించే స్కూల్ బస్సుల ఫిట్‌నెస్, నిర్వహణపై తల్లిదండ్రులు కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తే ఇలాంటి ప్రమాదాలను ముందుగానే నివారించే అవకాశం ఉంటుందని అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి.

### రైతులు ఇచ్చిన అర్జీలపై విచారించి

## తక్షణం తగు న్యాయం చేస్తాం

### ఆర్డీవో శ్రీనివాస్




**రాయచోటి జులై 6 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా రాయచోటిలోని ఆర్డిఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఖీప్రజా సమస్యల పరిష్కార వేదికఖీలో రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్ రైతుల నుండి అర్జీలు స్వీకరించారు. ఆర్డీవో శ్రీనివాస్ రైతులతో నేరుగా మాట్లాడి రైతుల యొక్క సమస్యలను తెలుసుకొని విచారించి తక్షణం తగు న్యాయం చేస్తామని ఆయన అన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిరక్ష్యం వహించరాదని, తీసుకున్న చర్యల నివేదికను వెంటనే వారికి పరిష్కారం చూపాలని సంబంధం అధికారులకు ఆయన ఆదేశించారు.రాయచోటిలోని ఆర్డీవో కార్యాలయానికి రాలేని వారు తమ పరిధిలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి పోయి నేరుగా ఫిర్యాదు చేయవచ్చని ఆయన రైతులకు సూచించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఇచ్చే అర్జీలను కూడా ఖీపీజీఆర్ఎస్ఖీ కిందనే పరిగణించి, ప్రజలకు సత్వర న్యాయం చేస్తామని ఆర్డీవో శ్రీనివాస్ రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు రైతులు పాల్గొన్నారు.

### పిజిఆర్ఎస్‌లో 275 అర్జీలు

## పరిష్కారానికి సత్వర చర్యలు

### జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్



**మదనపల్లె, జులై 6 ప్రభాతవార్త :** పిజిఆర్ఎస్ అర్జీలు సకాలంలో నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం మదనపల్లె కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ వేదికలో జిల్లాలో వివిధ మండలాలకు చెందిన ప్రజలు సమస్యలపై 275 అర్జీలను కలెక్టర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ద్వారా అందిన ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణయిత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ ధరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ రీఓపనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీల పరిష్కారానికి ఆయాశాఖల అధికారులకు జాయింట్ కలెక్టర్, సబ్‌కలెక్టర్‌లు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ, సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌డిసి మాధవక్రిష్ణారెడ్డి, డిఎల్‌పిఓ లక్ష్మీపతిలు అర్జీలను స్వీకరించారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి

## కూటమి అత్యధిక ప్రాధాన్యం

### టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు



**రాజంపేట, జూలై 6 ప్రభాతవార్త :** ప్రజా సంస్థల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అన్ని స్థాయిల్లోనూ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి పని చేస్తుందని అందులో భాగంగానే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయాల్లో కూడా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ జగన్ మోహన్ రాజు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. పలువురు ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం ఆయనకు అర్జీలను అందజేశారు. ఆయా అర్జీల పరిష్కారానికి వెంటనే సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి సమస్యలను పరిష్కారానికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజాదర్బారులో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రజల సంక్షేమం,నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని చమర్తి పేర్కొన్నారు. ప్రజల సమస్యలను అధికారులు కూడా పరిశీలించి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గన్నేసుబ్బ నరసయ్య నాయుడు,వైస్ చైర్మన్ చంగల్ రాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల అధ్యక్షులు రవికుమార్ నాయుడు,సొసైటీ చైర్మన్ సుబ్రహ్మణ్యం నాయుడు,సొసైటీ డైరెక్టర్ రెడ్డి శేఖర్ గౌడ్ , పరశురాం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా ఫిర్యాదుల పట్ల

## బాధ్యతగా స్పందించాలి

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి..




**కడప , జూలై 6, ప్రభాత వార్త :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల బాధ్యతాయుతంగా స్పందిస్తూ.. అర్జీదారులకు సంతృప్త స్థాయిలో నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరు కాగా, జేసీ డా. నిధీమీనా, డిఆర్వో మల్లికార్జునుడు ఇతర జిల్లా స్థాయి అధికారులు ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు. ఈవేదిక ద్వారా అంతే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెవెన్యూ క్లినిక్ ల ద్వారా భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశీలనలో.. పిజిఆర్ఎస్ వ్యవస్థ నిర్వహణలో జిల్లా పనితీరు బాగుందని.. అర్జీల పరిష్కారంలో ఇంకా కొద్దిపాటి ఆలస్యంపై అన్ని శాఖకు అధికారులు ద్రుష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల పరిష్కార నివేదిక అందివ్వడంలో.. గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీ బాధ్య అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పరిశీలన, నేరుగా అర్జీదారులతో మాట్లాడటం జరగాలన్నారు. పొంతనలేని సమాధానాలు అర్జీదారులకు అందివ్వకూడదని, అర్జీదారుడు అందించే ఫిర్యాదుకు.. సరైన, సూటి సమాధానం ఇవ్వాలన్నారు. ఈ విషయంలో తహసీల్దార్లు శాఖాధిపతులు ఎల్లపుడు పైస్థాయి అధికారులు, పిజిఆర్ఎస్ సిబ్బంది, ఫిర్యాదుదారులు సమాచారం అందిపుచ్చుకునేలా అందుబాటులో ఉండాలని, ఎక్కడా కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చేసుకోవాలన్నారు. కార్యాలయ వ్యవస్థను పదిలం చేయడంలో ప్రధాన భూమిక పోషించాలన్నారు.

### పులివెందులకు

## నేడు వైఎస్ జగన్ రాక

### రెండు రోజుల పర్యటనలో భాగంగా భాకరాపురం నివాసంలో బస
### 8 వతేదీన ఇడుపులపాయలో వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులు



**పులివెందుల, జూలై 6, ప్రభాత వార్త :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రెండు రోజుల పర్యటన నిమిత్తం మంగళవారం పులివెందులకు రానున్నారు. నేడు ఉదయం 10 గంటలకు బెంగళూరులోని యలహంక నివాసం నుంచి ఉదయం బయలుదేరి జక్కూరు విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి హెలికాప్టర్‌లో పులివెందుల సమీపంలోని భాకరాపురం హెలిప్యాడ్‌కు చేరుకోను న్నారు.ఉదయం 11. 45 నిమిషాలకు హెలిప్యాడ్ నుంచి రోడ్డు మార్గంలో భాకరాపురంలోని శిబిర కార్యాలయా నికి వెళ్లి అక్కడ ప్రజాప్రతిని ధులు, పార్టీ నాయకులతో సమావేశమవు తారు. అనంతరం సాయంత్రం 7 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటారు. అనంతరం భాకరాపురం లోని నివాసానికి చేరుకుని అక్కడే బస చేయనున్నారు.

**.రేపు ఉదయం ఇడుపుల పాయకు ప్రయాణం..**

పర్యటనలో రెండో రోజు ఉదయం 7 గంటలకు భాకరాపురం నుంచి రోడ్డు మార్గంలో ఇడుపులపాయకు చేరుకుని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. అనంతరం ఇడుపులపాయ హెలిప్యాడ్‌కు చేరుకుని అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బెంగళూరుకు బయలుదేరను న్నారు.వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో పులివెందుల, భాకరాపురం, ఇడుపులపా య ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు విస్తృత ఏర్పాట్లు చేపడుతుం డగా, భద్రతా ఏర్పాట్లను కూడా అధికారులు కట్టుదిట్టం చేస్తున్నారు.

### డ్రోన్ కెమెరాలతో పోలీసుల నిఘా..

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



**మదనపల్లెక్రైం, జూలై 6 ప్రభాతవార్త.**

జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించనున్నట్లు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. జిల్లాలోని ప్రధాన కూడళ్లు, పట్టణ గ్రామీణ ప్రాంతాల్లోని సున్నితమైన ప్రాంతాలను డ్రోన్ నిఘా నేత్రాల ద్వారా నిరంతరం పర్యవేక్షి ంచడం జరుగుతుందన్నారు. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ముందే గుర్తించి, నేరాలను అడ్డుకోవడమే ఈ ఆధునిక సాంకేతిక నిఘా యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వారిని డ్రోన్ల ద్వారా క్షుణ్ణంగా పరిశీలించి, వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాలలో ఎలాంటి అనుమానాస్పద కదలికలు లేదా అసాంఘిక కార్యకలాపాలు గమనించినా వెంటనే డయల్ 100 / 112 నంబర్లకు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

## బోయకొండ గంగమ్మ సేవలో ఎంపి పెద్దిరెడ్డి



బోయకొండ(చౌడేపల్లి), జూలై 6 ప్రభాతవార్త
శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మను రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి దర్శించుకొన్నారు. ఇఒ, ఉపకమీషనర్ ఏకాంబరం ఆయనను ఆలయ మర్యాదలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శన భాగ్యం తర్వాత మండపంలో వేదాశీర్వాదం, పవిత్ర తీర్థ ప్రసాదాలు, మెమొంటోతో సత్కరించారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గురించి ఏకాంబరం ఎంపి పెద్దిరెడ్డికి వివరించారు. వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణరెడ్డి, రాష్ట్ర వైకాపా ఉపాధ్యక్షుడు నడింపల్లి దామోధర్‌రాజు, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఆడెం రుక్మిణమ్మ, మండల ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, నరసింహులు యాదవ్, బోయకొండ మాజీ ఛేర్మన్ మిద్దింటి శంకరనారాయణ, వైకాపా రాష్ట్ర యువజన అధ్యక్షుడు, విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి మిద్దింటి కిషోర్, కళ్యాణ్‌భరత్, గ్రెంధెం మంజునాథ్, బోయకొండ మాజీ ధర్మకర్త పవన్‌రాయల్, నియోజకవర్గ ఎస్టీ మహిళా విభాగ అధ్యక్షురాలు అనుప్రియ, మాజీ ఎంపిపి కూరపర్తి అంజిబాబు, లడ్డు రమణ, జంగాలపల్లి రమణ, శ్రీరామ్ భరత్‌వరుణ్, అరుణ్‌కుమార్, షంషీర్, ఒదులపేట శేషాద్రి, గిరి, అల్తాఫ్, ఆలయ అధికార, అర్చక, సిబ్బంది, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



కాశినాయన, జూలై 6, ప్రభాతవార్త
కాశినాయన మండలం లోని రెడ్డి కొట్టాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఆంగ్ల ఉపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య ఇంగ్లీష్ స్టడీ మెటీరియల్‌ను రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి 10 పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు సాధించాలన్నారు. చక్కని చేతిరాతతో పరీక్షలు రాస్తే మంచి మార్కులు సాధించవచ్చునన్నా రు. ప్రతిరోజు పాఠశాలలో నిర్వహించే స్టడీ క్లాసులకు హాజరై ఏ రోజు చెప్పిన పాఠాలు ఆ రోజే చదువుకోవాలన్నారు. ఆంగ్లంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తనను సంప్రదించాలన్నారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ మాట్లాడుతూ ఆంగ్ల భాషను సులభతరం చేసేందుకు వెంకటసుబ్బయ్య స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని పిలుపునిచ్చారు.

### జిల్లావ్యాప్తంగా సీనియర్ అసిస్టెంట్లకు డిటిలుగా పదోన్నతులు

### 24 మందికి రెగ్యులర్ డిప్యూటీ తాసిల్దార్లుగా పోస్టింగ్

రాజంపేట, జూలై 6 ప్రభాతవార్త :
జిల్లా వ్యాప్తంగా రెవిన్యూ శాఖలో అర్హులైన సీనియర్ అసిస్టెంట్లకు డిప్యూటీ తాసిల్దారులుగా పదోన్నతులు కల్పిస్తూ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ 19 మందికి వేర్వేరు మండలాల్లో రీసర్వే డిప్యూటీ తాసిల్దారులుగా పోస్టింగ్ ఇచ్చారు.అలాగే రీసర్వే డిప్యూటీ తహసిల్దార్లు 24 మందికి రెగ్యులర్ డిప్యూటీ తాసిల్దార్లుగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## సాంకేతికతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

### ఆదిత్య కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి



మదనపల్లె, జులై 6 ప్రభాతవార్త :
నైపుణ్యతతో కూడిన సాంకేతిక విద్యతో ఇంజనీరింగ్ విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ ఎస్.రామలిం గారెడ్డి తెలిపారు. పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో 20రోజులు పాటు జరిగే ఎంఎస్ఎంఈ ర్యాంప్ పారిశ్రామిక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఇంజనీరింగ్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగం వారు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగాల నుంచి ఎంపిక చేయబడిన విద్యార్థుల సాంకేతిక సామర్థ్యాలను, పరిశ్రమ సంసిద్దతను పెంపొందించడానికి నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న సాంకేతికలలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, ఆచరణాత్మక అనుభవం, ప్రాజెక్టు ఆధారిత అబ్యాస్యాన్ని, పరిశ్రమ అంచనాలకు మద్య ఉన్న అంతరాన్ని పూడ్చడానికి ఈ కార్యక్రమం రూపొందించబడిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాముడు, ప్రాజెక్టు అధికారి నాగార్జున, సిఈఓ శివ, నాగతేజ, ప్రొపెసర్ హెచ్ఓడి అహమ్మద్‌రఫి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జి జయంతి



మదనపల్లె, జులై 6 ప్రభాతవార్త :
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దివంగత డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జి 155వ జయంతిని ఘనంగా నిర్వహించారు. బిజెపి బూత్ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేశాభివృద్ధికోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ అజంతుల్లాఖాన్, విజయ్, సీనియర్ నాయకులు పూలనాగరాజు, హరిక్రిష్ణ, మధు, ఆదిశేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య

పీలేరు జూలై 6 ప్రభాతవార్త:
ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన పీలేరు పట్టణం ఇందిరా నగర్ లో చోటుచేసుకుంది. ఎస్ఐ లోకేష్ కథనం మేరకు వివరాలిలావున్నాయి. ఇందిరానగర్ లో కాపురం ఉంటున్న సురేష్ ఆచారికి సుగుణ (30)తో తొమ్మిదేళ్ల క్రితం వివాహం జరిగింది. ఇంటిలో ఏమి జరిగిందో తెలియదుకానీ సోమవారం రాత్రి ఇంటిలో తలుపులు వేసుకుని ఫ్యాన్ కు ఉరివేసుకుంది. ఎంతకు తలుపు తీయకపోవడంతో అత్త నీలంబరి కిటికిలోంచి చూసింది. సుగుణ ఉరివేసుకుని వేలాడుతుండగా గమనించిన ఆమె కేకలు వేయడంతో ఇరుగుపొరుగువారు వచ్చి తలపుల పగులగొట్టి చూడగా అప్పటికే సుగుణ మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## సమస్యను పరిష్కరించిన జడ్పిటిసి ఎంపిడీవో



కురబలకోట జులై 6 ప్రభాతవార్త.
ఆర్. ఓ.నీటి సమస్యను పరిష్కరించాలని ఎంపిడీవో కార్యాలయం వద్ద మహిళలు సోమవారం నిరసన వ్యక్తం చేయడంతో జడ్పిటిసి ఎంపిడీవోలు సమస్యను శాంతియుతంగా పరిష్కరించారు. మండల కేంద్రమైన కురబలకోటలో నీటి శుద్ధి కేంద్రం ద్వారా ప్రతిరోజు మహిళలు రెండు రూపాయలు చెల్లించి నీటిని తీసుకెళ్లేవారు. నీటి శుద్ధి కేంద్ర నిర్వహణ భారముగా మారడంతో రెండు రూపాయల నుంచి ఐదు రూపాయలకు నిర్వాహకులు పెంచారు. దీంతో కురబ కోటలో మహిళలు అభ్యంతరం వ్యక్తం చేశారు. నిర్వహణ భారాన్ని భరించలేమంటూ తాళాలు వేసేశారు. దీంతో మహిళలు ఆరో ప్లాంట్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో కార్యాల కార్యాలయం వద్ద మహిళలు నిరసన తెలపడంతో కురబలకోట జడ్పిటిసి బి జ్యోతి, ఎంపీడీవో గంగయ్య దృష్టికి తీసుకెళ్లారు. వారు నిర్వాహకులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించడంతో మహిళలు శాంతించారు.

## ప్రతి అర్జీని పరిష్కరిస్తాం ఆర్డీవో నారాయణరెడ్డి



పీలేరు , జూలై 6 ప్రభాతవార్త:
పీలేరు రెవెన్యూ డివిజన్ పరిధిలో పీజీఆర్ఎస్ లో వచ్చిన ప్రతి అర్జీని పురిష్కరిస్తామని ఆర్డీవో నారాయణరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజల నుంచి 17 అర్జీలు వచ్చాయని. వీటిని గడువు లోపు పరిష్కరించాలని డివిజన్లోని తహశీల్దార్ల ను ఆదేశించినట్లు తెలిపారు. ప్రతి రోజూ రైతులకు అందుబాటులో ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏవో నరసింహ. డీటీ కమలాకర్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగజీవన్ రావు 40వ వర్ధంతి వేడుకలు



పీలేరు జూలై 6 ప్రభాతవార్త:
కుల రహిత సమాజం కోసం పాటుపడిన బడుగు బలహీన వర్గాల నేత దేశ స్వాతంత్రం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 40 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సమానత్వం దళితుల ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు భారత మాజీ ఉప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారు ఖిబాబూజీఖిగా ప్రజల గుండెల్లో నిలిచిన ఆయన సేవలు త్యాగాలు ప్రతి భారతీయుడికి ఆదర్శం వ్యవసాయ,రక్షణ,రైల్వే శాఖల్లో ఆయన చేసిన సంస్కరణలు దేశ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడతాయని ఆయన చూపిన సమానత్వ మార్గంలో నడుద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నడిమికండ్రిగ సుధాకర్ బాబు,తుమ్మల ధరణ్ కుమార్, నగరిమడుగు సుభాష్, జెట్టి మల్లికార్జున,కొత్త పేట ప్రసాద్, సద్దల శ్రీకాంత్, బోయిని చంద్ర శేఖర్, తెరకాల్ల క్రిష్ణయ్య, పాల్గొని ఘన నివాళులు అర్పించినారు.

## గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శిగా కలికిరి పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్

### పదోన్నతపై పలువురు అభినందనలు



పీలేరు జూలై 6 ప్రభాతవార్త:
గ్రేడ్ వన్ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారిగా కలిగిరి పంచాయతీ గ్రేడ్ 2 గా ఉన్న కార్యదర్శి అశోక్ కుమార్ కు పదోన్నతి తో పాటు కలికిరి లోనే బాధ్యతలు నిర్వర్తించేందుకు పంచాయతీరాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఏవో అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలికిరి మేజర్ పంచాయతీలు గ్రేట్ టు కార్యదర్శిగా ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి గా ప్రమోషన్ రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. నాపై నమ్మకముతో ఇచ్చిన బాధ్యతలను సక్రమముగా నిర్వర్తించి ప్రజలకు అందుబాటులో ఉండి వారికి పంచాయితీ కార్యాలయంలో లభించే సదుపాయాలను వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపటమే కాకుండా నేరుగా ప్రజలతో పట్టణంలోని ప్రతి వీధి తిరిగి సమస్యలు పరిష్కరించేందుకు ఉన్నతాధికారుల ఆదేశం ప్రకారం శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాలతో నా పని నిర్వహిస్తానని అశోక్ కుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరిని కలుపుకొని తన వంతు కలికిరి పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## తమ్ముడి షెడ్డు ధ్వంసం, సామాన్లు ఎత్తుకెళ్లిన అన్నలు

### వీలునామా ఉన్నా కన్న తండ్రి భాగాన్ని ఆక్రమించే యత్నం



మదనపల్లెక్రైం, జూలై 6 ప్రభాతవార్త.
తండ్రి వీలునామా ప్రకారం రాసిచ్చిన భాగాన్ని కూడా అన్నలు ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారని గుర్రాల మధుకర్ రెడ్డి (43) ఆరోపించాడు. బాధితుని ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కురబలకోట మండలం, గౌనివారిపల్లికి చెందిన మధుకర్ రెడ్డి కి తంటికి చెందిన ఆస్తిని వీరిని అమ్మ రాయించి ఇచ్చాడు. అయితే తన అన్నలు ఏర్పాటు చేసుకున్న షెడ్డును ధ్వంసం చేసి విలువైన సామాన్లు ఎత్తుకెళ్లారన్నారు. ముదివేడు పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఎస్ఐ తమ ఆవేదనను పట్టించు కోకుండా తన అన్నలకే వత్తాసు పలుకుతూ తనపైనే తప్పుడు కేసులు నమోదు చేసాడని ఆరోపించాడు. బోరు వద్ద నిర్మించుకున్న ఇటుక బట్టీ, షెడ్డుపై అన్నలు జి.నాగప్రతాప్ రెడ్డి, జి. సుకుమార్ రెడ్డి కన్నేశారని ఆరోపించారు. వారి అనుచరులతో కలిసి షెడ్డు తలుపులు పీకివేసి ధ్వంసం చేశారన్నారు. పోలీసులు తమకు న్యాయం చేయలేదు అంటూ జిల్లా ఎస్పీకి సోమవారం ఫిర్యాదు చేశాడు.

## నేటి నుండి వైభవంగా ప్రారంభం కానున్న శ్రీవారి ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు





బద్వేల్ అర్బన్, జూలై 06 ప్రభాతవార్త :
బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో వెలిసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయస్వామి ఏకాదశ వార్షిక బ్రహ్మోత్స వాలు నేడు మంగళవారం నుండి ఈ నెల 12వ తారీకు ఆదివారం వరకు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వహ కులు వల్లంకొండు వెంకటరమణ, అధ్యక్షులు నిమ్మకాయల గురివి రెడ్డి గౌరవ అధ్యక్షులు త్రివిక్రమ్ సింగ్, సెక్రటరీ గొడిసిపాటి అంకయ్య,వల్లం కొండు శివ కుమార్, మెంటా వెంకట నాగేంద్ర,మలే పెంచల్ రెడ్డి, రమణయ్య, గంగి ఒడ్డి, సురేష్, హరి, సిరిగిరి నారాయణ మరియు పలువురి కమిటీ సభ్యులు తెలియజేశారు, స్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాలు ఆలయ ప్రధాన అర్చకులు వీరేశచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించడం జరుగుతుంది, కావున స్వామి వారి ఏకాదశ వార్షిక బ్రహ్మోత్స వాలు బద్వే ల్ ప్రాంత ప్రజలు భక్తులు విరివిరిగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని పలువురికి తెలియజేయ డమైనది, స్వామివారి బ్రహ్మోత్స వాలకు అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగానే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పలు కార్యక్రమాలు చేపట్టారు, కావున యా వత్తు భక్తులు ప్రతి ఒక్కరు స్వామి వారి బ్రహ్మోత్స వాలలో పాల్గొని జయప్రదం చేయాలని మా మనవి.

## బిసి ఎంబీసీ కులాల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది కూటమి ప్రభుత్వం

### జంగమ్మ సంఘం కార్పొరేషన్ చైర్మన్ వాసునూరి చంద్రశేఖర్



పీలేరు జూలై 6 ప్రభాతవార్త:
మన కూటమి ప్రభుత్వం బీసీ మరియు ఎంబీసీ (లీలీది) కులాల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. ముఖ్యంగా జంగమ కులస్తులతో పాటు అర్హులైన బీసీలందరూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను.ఈ పథకం కింద రజకులకు 150 యూనిట్లు, స్వర్ణకారులకు 100 యూనిట్లు, మరియు ఎంబీసీ (లీలీది) లలో అర్హులైన వారికి 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. ఇది బీసీల పట్ల మన కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం.మన అన్నమయ్య జిల్లాలో అత్యధికంగా 53 శాతం బీసీ జనాభా ఉన్నారు. కాబట్టి, జిల్లాలోని బీసీ సోదర సోదరీమణులందరూ ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకుని అత్యధికంగా లబ్ధి పొందాలని ఆశిస్తున్నాను."

## మదనపల్లె బైపాస్‌లో రోడ్డు ప్రమాదం

### విజయవాడకు చెందిన రాజేశ్వరరావు దుర్మరణం



మదనపల్లెక్రైం, జూలై 6 ప్రభాతవార్త.
జాతీయ రహదారిపై సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయవాడకు చెందిన ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మదనపల్లె తాలూకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు. విజయవాడ ఒరంకి కు చెందిన ప్రసాద్ కుమారుడు రాజేశ్వరరావు (32) హిటాచిని లారీలో లోడ్ చేసుకుని చెన్నై నుంచి ఆదోని కి తరలిస్తున్నాడు. లారీ మార్గమధ్యంలోని మదనపల్లె బైపాస్ వద్దకు రాగానే హఠాత్తుగా ఓ కుక్క లారీకి అడ్డుగా రావడంతో డ్రైవర్ ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేయగా లారీలో వెనుక భాగంలో ఉన్న హిటాచి యంత్రం ఒక్కసారిగా ముందుకు దూసుకొచ్చింది. దీంతో క్యాబిన్‌లో ఉన్న డ్రైవర్ రాజేశ్వరరావుపై పడటంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న తాలూకా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.మృతుడికి భార్య హేమలత ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## ప్రధాని ఆవాస్ యోజన హౌసింగ్ పై గ్రామ సభలు



పెద్దమండెం జూలై 6 ప్రభాతవార్త
మండలంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద హౌసింగ్ కాలనీలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులతో సమీక్ష సమావేశం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ అక్రమ్ మాట్లాడుతూ హౌసింగ్ కాలనీలో మూడు విడతల్లో మంజూరు చేయడం జరుగుతుందన్నారు మొదటి విడత ఇల్లు లేని వారికి రెండో వార్తా ఇల్లు ఉన్న స్థలం లేని వారికి మూడో విడత స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారి కసం మూడు విడతలుగా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు ఇండ్ల స్థలం లేని వారు తహసిల్దార్ కు దరఖాస్తు చేసుకోవాలని కోరారు దరఖాస్తు చేసుకున్న వారికి ఆన్లైన్లో పొందుపరిచామని వాటిపై ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయన్నారు పరిశీలన అనంతరం ఇండ్ల మంజూరుకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు అలాగే ప్రస్తుతం జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ఓటర్ లిస్ట్ నమోదు కార్యక్రమంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా బిఎల్ఓలో పకడ్బందీగా ఆన్లైన్లో పొందుపరచాలని కోరారు తెలియని వారికి అవగాహన కల్పించి అప్లికేషన్లను మీరే పూర్తి చేసి తీసుకోవాలన్నారు ఇందులో ఎలాంటి చాప్యం చేయకుండా నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తేజస్వి ఎంపీడీవో శ్రీధర్ పిడిఒ పంచరత్న గ్రామస్తులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగజీవన్ రావ్ 41 వర్ధంతి వేడుకలు

పీలేరు జూలై 6 ప్రభాతవార్త;
కుల రహిత సమాజం కోసం పాటుపడిన బడుగు బలహీన వర్గాల నేత దేశ స్వాతంత్రం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 40 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సమానత్వం దళితుల ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు భారత మాజీ ఉప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారు ఖిబాబూజీఖిగా ప్రజల గుండెల్లో నిలిచిన ఆయన సేవలు త్యాగాలు ప్రతి భారతీయుడికి ఆదర్శం వ్యవసాయ, రక్షణ, రైల్వే శాఖల్లో ఆయన చేసిన సంస్కరణలు దేశ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడతాయని ఆయన చూపిన సమానత్వ మార్గంలో నడుద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నడిమికండ్రిగ సుధాకర్ బాబు,తుమ్మల ధరణ్ కుమార్, నగరిమడుగు సుభాష్, జెట్టి మల్లికార్జున,కొత్త పేట ప్రసాద్, సద్దల శ్రీకాంత్, బోయిని చంద్ర శేఖర్, తెరకాల్ల క్రిష్ణయ్య, పాల్గొని ఘన నివాళులు అర్పించినారు.

### మల్లయ్య కొండను కాలినడకన చేరుకున్న జయచంద్రారెడ్డి

తంబళ్లపల్లె జూలై 6 ప్రభాతవార్త ః
తంబళ్లపల్లె కు సమీపంలోని శ్రీ మల్లయ్య కొండ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయాన్ని సోమవారం తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి మాజీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి కాలినడకన చేరుకున్నారు. ఉదయం తన సహ ధర్మచారిని కల్పన రెడ్డి తో పాటు తన అనుచరులు, నాయకులు, కార్యకర్తలతో కొండ కింద మదాతం బావి వద్ద వినాయక, ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో కాలినడకన కొండకు బయలుదేరి మధ్యలో వెలుగు మల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం జయచంద్ర రెడ్డి దంపతులు మల్లయ్య కొండ చేరుకొని మహాశివునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గ ప్రజానీకం పాడిపంటలు, అష్టైశ్వర్యాలతో విరజిల్లాలని ఆ మహా శివుని కోరుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా గౌరీ మాత ఆలయం, భగీరథి, ఎలకతీర్థం లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జయచంద్రారెడ్డి వెంట తంబళ్లపల్లె నియోజకవర్గం లోని ఆరు మండలాల నాయకులు, అనుచరులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బోయకొండ అభివృద్ధికి వైకాపా కట్టుబడి వుంది ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి

### వైఎస్.జగన్మోహన్‌రెడ్డితోనే అభివృద్ధికి పునాది



బోయకొండ(చౌడేపల్లి), జూలై 6 ప్రభాతవార్త
శక్తిక్షేత్రం బోయకొండ అభివృద్ధికి వైకాపా కట్టుబడి వుందని రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అన్నారు. సోమవారం బోయకొండ గంగాపురం, ఆర్‌ఆర్‌కాలనీలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లా డుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో శక్తిక్షేత్రం బోయకొండలో 40యేళ్ళ అభివృద్ధిని చేసి చూపామన్నారు. రాబోయే కాలంలోనూ పుంగనూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేస్తామన్నారు. వైకాపా ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమం, అధ్యాత్మికత ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొ న్నారు. గత ప్రభుత్వ హయాంలో వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన సహ కారంతో బోయకొండ పరిసర ప్రాంతాలు ఎంతగానో అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. అనంతరం వైకాపా నాయకులు పాల గంగిరెడ్డి, జిఆర్ఎస్ రమణ, ప్రసాద్ ఇండ్లలోని కార్యక్రమాలకు హాజరయ్యారు. మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణరెడ్డి, రాష్ట్ర వైకాపా ఉపాధ్యక్షుడు నడింపల్లి దామోధర్‌రాజు, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఆడెం రుక్మిణమ్మ, మండల ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, నరసింహులు యాదవ్, బోయకొండ మాజీ ఛేర్మన్ మిద్దింటి శంకరనారాయణ, వైకాపా రాష్ట్ర యువజన అధ్యక్షుడు, విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి మిద్దింటి కిషోర్, కళ్యాణ్ భరత్, గ్రెంధెం మంజునాథ్, బోయకొండ మాజీ ధర్మకర్త పవన్‌రాయల్, నియోజకవర్గ ఎస్టీ మహిళా విభాగ అధ్యక్షురాలు అనుప్రియ, మాజీ ఎంపిపి కూరపర్తి అంజిబాబు, లడ్డు రమణ, జంగాలపల్లి రమణ, శ్రీరామ్ భరత్‌వరుణ్, అరుణ్‌కుమార్, షంషీర్, ఒదులపేట శేషాద్రి, గిరి, అల్తాఫ్, వైకాపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిటి కళాశాలలో లెక్చరర్ పోస్టులను అన్‌బ్లాక్ చేయాలి

### జిల్లా కలెక్టర్‌కు బహుజన యువసేన వినతి



కలెక్టర్‌కు విన్నవిస్తున్న దృశ్యం

మదనపల్లె, జులై 6 ప్రభాతవార్త :
బిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదట ప్రకటించిన అన్ని లెక్చరర్ పోస్టులను వెంటనే అన్‌బ్లాక్ చేయాలని బహుజన యువసేన అధ్యక్షులు పునిత్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మదనపల్లె కలెక్టరేట్‌లో జరిగిన పిజిఆర్ఎస్‌లో బహుజన యువసేన నాయకులు లెక్చరర్ల సమస్యలపై కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రాత్మకమైన బిటి కళాశాలలోప్రస్తుతం జరుగుతున్న లెక్చరర్ల బదిలీల కౌన్సి లింగ్‌లో విచిత్రమైన పరిస్థితి నెలకొందన్నారు. మొదట వెబ్‌సైట్‌లో ఈ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులన్నింటిని చూపించి ఆ తరువాత ఏ రకమైన కారణం లేకుండా వాటి అన్నింటిని బ్లాక్ చేశారన్నారు. కొన్ని పోస్టులను మాత్రమే అన్‌బ్లాక్ చేశారన్నారు. మిగిలిన కీలకమైన పోస్టులను ఇంకా బ్లాక్ లిస్ట్‌లోనే ఉంచారన్నారు. దీంతో అర్హులైన లెక్చరర్లు ఈ కళాశాలకు వచ్చే అవకాశాన్ని కోల్పోతున్నారన్నారు. కళాశాలలో శాశ్వత లెక్చరర్లు లేకపోవడం వల్లే విద్యాప్రమాణాలు తగ్గిపోతున్నాయన్నారు. విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య కూడా తగ్గిపోయిందన్నారు. మొదట నోటిఫికేషన్‌లో విడుదల చేసిన అన్ని ఖాళీ పోస్టులను వెంటనే అన్‌బ్లాక్ చేయాలని, యూజిసి నిబంధనల ప్రకారం లెక్చరర్లను నియమించి కళాశాలకు పూర్వవైభవం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## ఆర్టీసి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి



మదనపల్లె, జులై 6 ప్రభాతవార్త :
ఆర్టీసి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికి ఆర్టీసి యాజమాన్యం ద్వారానే వేతనాలు చెల్లించాలని, మహిళా ఉద్యోగులందరికి మెటర్నరీ సెలవులు ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి, వర్కర్స్ యూనియన్ కార్యదర్శి గౌరీశంకర్‌లు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ బస్సులను ఆర్టీసి యాజమాన్యం ద్వారానే నడపాలని, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 8వేల మంది కార్మికులు ఆర్టీసి వివిధ విభాగాల్లో పనిచేస్తున్నారని వారికి చెల్లించే వేతనాలు ఆర్టీసి ద్వారానే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసిలో థర్డ్‌పార్టీ, కాంట్రాక్టు పద్దతి రద్దు చేయాలన్నారు. ఉద్యోగులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఆర్టీసి బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని వారంతపు సెలవులతో పాటు జాతీయ సెలవులు, రాష్ట్ర సెలవులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు గజపతి, రమణప్ప, శివప్రసాద్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.


### పేరు మార్పు

షేక్ మహమ్మద్ రసూల్ తండ్రి షేక్ అన్వర్ భాష, ఇంటి నెంబర్: **848067** సాయి నగర్, రాజంపేట మున్సిపాలిటీ, కడప (జిల్లా) ఏపీ., నా పాస్‌పోర్ట్ నెంబర్: గ**5215519** మా భార్య పేరు పొరపాటున షహబానా షేక్‌గా ఉన్నది మా భార్య ఒరిజినల్ పేరు షేక్ షబానా బేగం నా భార్య పదవ తరగతి సర్టిఫికెట్ ప్రకారం గమనించగలరు.

### CHANGE OF NAME

I, P RAJA ARUN KUMAR, S/O P VENU GOPAL, RESIDENT OF 2/592, AMARAVATHI NAGAR, KANURU, KRISHNA DIST - 516162, A.P, HERE BY DECLARE THAT CHANGED MY NAME IN MY SON PASSPORT NAME AS
**PAYYAVULA REVANTH** (NEW NAME)
**PYYAVULA REVANTH** (OLD NAME)

### CHANGE OF NAME

I, VALLURU SHAMSHAD BEGAM, D/O VALLURU PEERAIAH, RESIDENT OF 4/684, GUNTHA BAZAR, KADAPA, YSR KADAPA DIST - 516001, A.P, HERE BY DECLARE THAT CHANGED NAME IN MY NAME PASSPORT AS...
1. **VALLURU SHAMSHAD BEGAM** ( NEW NAME)
2. **BOYILAKUNTA SHAMSHAD BEGAM** (OLD NAME)

### CHANGE OF NAME

I, MALLURU NARASIMHA REDDY, S/O M KRISHNA REDDY, RESIDENT OF 6, MALLURU VANDLA PALLI, GURIGINJAKUNTA, ANNAMAYYA DIST, PINCODE - 516215, A.P, HERE BY DECLARE THAT CHANGEDNAME IN MY SPOUSE NAME PASSPORT AS...
1. **SHOBHA RANI MALLURU** ( NEW NAME)
2. **SHOBHA MALLURU** (OLD NAME)

### CHANGE OF NAME

I, VALLURU SHAMSHAD BEGAM, D/O VALLURU PEERAIAH, RESIDENT OF 4/684, GUNTHA BAZAR, KADAPA, YSR KADAPA DIST - 516001, A.P, HERE BY DECLARE THAT CHANGED NAME IN MY NAME PASSPORT AS...
1. **VALLURU SHAMSHAD BEGAM** ( NEW NAME)
2. **BOYILAKUNTA SHAMSHAD BEGAM** (OLD NAME)



ఆర్.ఓ.సి. నెం. 1394 MGF/E1/2025

### మదనపల్లె పురపాలక సంఘము

### ఈప్రొక్యూర్మెంటు టెండరు నోటీసు

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

| వ.నెం. | కాల్ | నిధులు | టెండర్ ఐ.డి.లు | Esst. మొత్తము |
|---|---|---|---|---|
| 01 | 2 nd call | సాధారణ నిదులు | 8893.958894.958890.958891 | రూ.19.96 లక్షలు |

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు e-procurment market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

వరుస నెం. 1
బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు మొదలు తేదీ : 06.07.2026: 4.00 PM
బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు చివరి తేది : 09.07.2026: 4.00 PM
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివరి తేది : 09.07.2026: 4.15 PM

షరతులు:
ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు నిరాకరించుటకు కమీషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

కమీషనరు.
మదనపల్లె పురపాలక సంఘము

## మురళీకృష్ణకు ఘన సన్మానం




**బద్వేలు అర్బన్, జూలై 6, ప్రభాతవార్త:**
రాష్ట్ర పౌరసరఫరాల శాఖ రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా నియమితులైన తుడిమెళ్ల మురళీకృష్ణకు సోమశిల వెనుక జలాల సాధన సమితి, వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం బద్వేల్ పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సోమశిల వెనుక జలాల సాధన సమితి అధ్యక్షుడు పునగాని చంద్రశేఖర్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు బీసీ రమణ మాట్లాడుతూ, బద్వేల్‌కు చెందిన తుడిమెళ్ల మురళీకృష్ణకు రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవి దక్కడం నియోజకవర్గానికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఇరుపోతు శ్రీనివాస్ వర్మ, పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, సోమశిల వెనుక జలాల సాధన సమితి నాయకులు బుడిగి రామసుబ్బారెడ్డి, భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు, జనసేన నాయకుడు రమణ, దళిత హక్కుల పోరాట సమితి నాయకుడు ప్రసాద్, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జిపుల్లయ్య, కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

# డా.బాబు జగజ్జీవన్ రాంకు వైసీపీ నేతల ఘన నివాళి

**పులివెందుల, జూలై 6, ప్రభాతవార్త :**
భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, దళితుల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానేత డా. బాబు జగజ్జీవన్ రాం వర్ధంతి సందర్భంగా సోమవారం పులివెందుల పట్టణంలోని స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మునిసిపల్ ఇన్‌చార్జి వైయస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల ఇన్‌చార్జి వైయస్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ డా. బాబు జగజ్జీవన్ రాం భారత రాజకీయాల్లో విశిష్ట స్థానం సంపాదించిన గొప్ప నాయకుడని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడంతో పాటు కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా దేశాభివృద్ధికి విశేష సేవలందించారని పేర్కొన్నారు. సమాజంలో అణగారిన, వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిం దన్నారు. సామాజిక సమానత్వం, సమగ్ర అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా ఆయన పనిచేశారని, నేటి తరానికి ఆయన జీవితం ఆదర్శప్రాయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు డా. బాబు జగజ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


బాబు జగజ్జీవన్ రావుకు నివాళులర్పిస్తున్న దృశ్యం

## విద్యుత్ షాక్‌తో రైతు కూలీ మృతి

### పొలంలో మోటార్ స్టార్టర్ తాకగా విషాదం

**పులివెందుల, జూలై 7, ప్రభాతవార్త :**



నియోజకవర్గ పరిధిలోని లింగాల మండలం పార్నపల్లె గ్రామంలో మంగళవారం సాయంత్రం విషాద ఘటన చోటుచేసుకుంది. విద్యుత్ షాక్‌కు గురై యామవరం మధు అనే వ్యక్తి మృతి చెందాడు. గ్రామానికి చెందిన మధు స్థానిక రైతు రాఘవ య్య పొలంలో కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తు న్నాడు. మంగళవారం సాయంత్రం పొలంలో పనులు నిర్వహిస్తున్న సమయంలో మోటార్ స్టార్టర్‌ను తాకగానే ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురై అపస్మారక స్థితిలో పడిపోయాడు. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే మధును సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మధు ఆకస్మిక మృతితో పార్నపల్లె గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించగా, గ్రామస్థులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సంఘటన పై పూర్తి వివరాలు తెలియల్సి ఉంది.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

**ఒంటిమిట్ట జూలై 06. ప్రభాతవార్త**



మండల కేంద్రమైన ఒంటిమిట్ట కడప చెన్నై ప్రధాన రహదారిలోని శ్రీ కోదండరామ స్వామి కళ్యాణ వేదిక పరిసర ప్రాంతంలో సోమవారం ఆటో,లారీ ప్రమాదం జరగడంతో సిద్ధవటం మండలం ముమ్మడి గుంట పల్లి గ్రామానికి చెందిన కృష్ణయ్య(45), ఒంటిమిట్ట మండలం మలకాటి పల్లి గ్రామానికి చెందిన కృష్ణయ్య(63) అదే మండలం తప్పెట వారి పల్లె గ్రామానికి చెందిన లక్కమ్మ (65) తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే తమ అవసర నిమిత్తమై ఆటోలో కడప వైపుకు ప్రయాణిస్తున్న నేపథ్యంలో శ్రీ కోదండ రామస్వామి కళ్యాణ వేదిక పరిసర ప్రాంతాల వద్దకు వచ్చేసరికి దురదృష్టవశాత్తు లారీ ఆటో ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో కృష్ణయ్య ,కృష్ణయ్య, లక్ష్మమ్మకు గాయాలయ్యాయి. జరిగిన సంఘటన తెలుసుకున్న ఒంటిమిట్ట పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితిని గమనించి విచారించి 108 వాహన సిబ్బందికి సమాచారం అందించడంతో సిబ్బంది నాగ బాబు ,భాస్కర్ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించడం జరిగింది. ఈ మేరకు ఒంటిమిట్ట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం




**వేంపల్లె జూలై 06 ప్రభాతవార్త**
ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. సోమవారం బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో భారత దేశం నుంచి కాశ్మీర్ ని విడదీస్తూ తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు చేయాలని అప్పటి పరిశ్రమల శాఖ మంత్రిగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ తన పదవికి రాజీనామా చేశారన్నారు. ఒకే దేశంలో రెండు జాతీయ జెండాలు, రాజ్యాంగాలు, ప్రధానులు నహి చలేంగే అని నినాదించారని, అఖండ భారత్ కోసం బలిదానమైన వ్యక్తిగా చరిత్రలో నిలిచారన్నారు. ఆయన కలలను నెరవేర్చుతూ ప్రధాని నరేంద్రమోడీ ఆర్టికల్ 370 రద్దు చేసి కాశ్మీర్ ని భారత్ లో కలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిరెడ్డి, రామచంద్రారెడ్డి, పుష్పలత, శివకృష్ణ, జగదీష్, సాయినాథ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ సాగుతో రైతులకు స్థిర ఆదాయం

**పులివెందుల, జూలై 6, ప్రభాతవార్త :**
పులివెందుల మండలంలోని ఉలిమెల్ల గ్రామంలో ఉద్యాన శాఖ మరియు సువెన్ ఆగ్రో టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పామాయిల్ సాగుపై రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఉద్యాన అధికారి రవిచంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పామాయిల్ సాగు విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకరానికి 50 మొక్కలు చొప్పున పామాయిల్ సాగు చేయాలని సూచించారు. రైతులకు అవసరమైన మొక్కలను ఎంకే ఆగ్రోటెక్ సంస్థ ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. మొక్కల నిర్వహణతో పాటు అంతర పంటల సాగుకు హెక్టారుకు రూ.10,500 చొప్పున నాలుగేళ్లపాటు ఆర్థిక సహాయం అందిస్తామని వెల్లడించారు. అలాగే జాతీయ వెదురు మిషన్ కింద హెక్టారుకు 400 వెదురు మొక్కలు నాటిన రైతులకు మొదటి సంవత్సరం రూ.36 వేల, రెండో సంవత్సరం రూ.24 వేల రాయితీ అందజేస్తామని తెలిపారు. సువెన్ ఆగ్రోటెక్ డీజీఎం కొండారెడ్డి మాట్లాడుతూ సంవత్సరం పొడవునా బోరులో కనీసం రెండు అంగుళాల నీటి లభ్యత ఉంటే పామాయిల్ సాగు విజయవంతంగా చేయవచ్చ న్నారు. మొక్కలను 9 మీటర్ల దూరంలో నాటాలని, నాలుగేళ్ల తర్వాత దిగుబడి ప్రారంభమై ఎకరానికి సుమారు నాలుగు టన్నుల వరకు దిగుబడి వస్తుందని, చెట్ల వయస్సు పెరిగే కొద్దీ దిగుబడి మరింత పెరుగుతుం దని వివరించారు. పామాయి ల్ సాగులో పాటించాల్సి న యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. పులివెందుల ఉద్యాన అధికారిణి దీప మాట్లాడుతూ ప్రస్తుతం పామాయిల్ ధర టన్నుకు సుమారు రూ.23 వేలుగా ఉందని, రైతులు ధైర్యంగా పామాయిల్ సాగు చేపట్టి మంచి ఆదాయం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె ఉద్యాన అధికారి జి. రాఘవేంద్రారెడ్డి, రైతు సేవా కేంద్ర సిబ్బంది, ఉలిమెల్ల గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పామాయిలు సాగు గురించి వివరిస్తున్న దృశ్యం

## పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని వినతి



**బద్వేలు, జూలై 6, ప్రభాతవార్త**
గోపవరం మండలం గోపవరం గ్రామ సర్వే నెం. 1557, మడకరివారిపల్లె సర్వే నెం. 812లో ఉన్న ప్రభుత్వ భూమిని అర్హులైన పేదలకు ఇంటి పట్టాలుగా కేటాయించాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పార్టీ బృందం సోమవారం బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్‌కు వినతిపత్రం సమర్పించింది. పట్టణ కేంద్రంలో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ అవసరాలకు వినియోగించకుంటే పేదలకు పంచాలని అప్పుడే డిమాండ్ చేశామన్నారు. సర్వే నెం. 1557, 812లో అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వకపోతే, గత తహసీల్దార్ పెట్టిన కేసులు వెనక్కి తీసుకోకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని చంద్రశేఖర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు కె.జకరయ్య, ఏరియా కమిటీ సభ్యులు కె.బాబు, రామరాజు, జయరామరాజు, విజయరావు, చంద్రపాల్, గంట మహబూబ్ బాషా, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు జంతువులకు టీకాలు వేయించాలి

**నందలూరు జూలై 06 ప్రభాతవార్త :**
పెంపుడు జంతువులకు విధిగా టీకాలు వేయించాలని పశు వైద్యాధికారులు వై.మాధవి లత, ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు. జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పెంపుడు జంతువులకు రేబీస్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు, మనుషుల నుంచి జంతువులకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారని తెలిపారు. లూయిస్ పాశ్చర్ అనే శాస్త్రవేత్త తొలిసారి 1885 జూలై 6న పిచ్చికుక్క కాటుకు గురైన బాలునికి వ్యాధి రాకుండా వ్యాధి నిరోధక టీకా విజయవంతంగా ఇచ్చినందున ప్రతి ఏటా జూలై 6వ తేదీ జూనోసిస్ దినోత్సవాన్ని జరుపు కుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకుడు డి. సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

## అధ్యక్ష పదవికి కల్లూరి సద్దాం దరఖాస్తు

**బ్రహ్మంగారిమఠం, జూలై 06 ప్రభాతవార్త**




జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కడప పార్లమెంట్ పరిశీలకులు చిలకమధుసూదన్ రెడ్డి నేతృత్వంలోని 28 మంది సభ్యుల బృందం ఏడో రోజు కడపలోని హరిత హోటల్‌లో పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలతో సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా పార్టీ కమిటీల్లో బాధ్యతలు చేపట్టి పార్టీ బలోపేతానికి సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన నాయకులు, జనసైనికులు, వీర మహిళల నుంచి వివిధ పదవుల కోసం దరఖాస్తులు స్వీకరించారు. అందిన దరఖాస్తులను పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పరిశీలనకు పంపనున్నట్లు పరిశీలకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం మండలం సోమిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన జనసేన నాయకుడు కల్లూరి సద్దాం జనసేన మండల అధ్యక్ష పదవికి తన దరఖాస్తును సమర్పించారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## 105 మందికి ఎక్స్‌రేతో వైద్య పరీక్షలు



**దువ్వూరు, జూలై 06, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చింతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక సచివాలయం నందు టీబీ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం నందు 105 మంది ప్రజలకు ఎక్స్ రేతో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి వికసిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో టీబీ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయని అందులో భాగంగా టీబీ ముక్తా భారత్2 కార్యక్రమం చేపట్టామన్నారు. అందులో భాగంగా టీబీ నిర్ధారణ చేసేందుకు ఆధునీకరమైన హ్యాండ్ హోల్ ఎక్స్ రే పోర్టబుల్ పరికరాన్ని వినియోగిస్తున్నామని, ఈ పరికరం చాలా చిన్నదిగా ఉందని సులభంగా ఎక్కడికైనా తీసుకువెళ్లే వీలుంటుంది అన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్న రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. క్షేత్ర స్థాయిలో వ్యాధిని గుర్తించి చికిత్స చేసేందుకు వెసులుబాటు ఉంటుందన్నారు. ఈ పరికరం ద్వారా ఈనెల 7వ తేదీన గుడిపాడు, 8న దువ్వూరు, 9న జిల్లెల్ల, 10న కానగూడూరు గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజగోపాల్, మల్లేశ్వరమ్మ, శివ గంగరాజు, జనార్దన్ రావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ స్పెషల్ క్యాంపెయింగ్ ఏర్పాటు



**సిద్దవటం జూలై 6 ప్రభాతవార్త**
సిద్దవటం మండలంలో మండల స్థాయి అధికారులు, ఫీల్డ్ లెవల్ సిబ్బందితో సహా స్పెషల్ క్యాంపెయింగ్ ఏర్పాటు చేశామని తహసీల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ఐఆర్‌పై సోమవారం స్పెషల్ క్యాంపెయింగ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల రాజంపేట సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి పోలింగ్ బూతుకు బిఎల్ఓ, అడిషనల్ బిఎల్ఓ, అంగన్వాడీ టీచర్, ఎస్.హెచ్.జి విఓఏ, ఫీల్డ్ అసిస్టెంట్ ఐదు మంది సహకారంతో సోమవారం 80 శాతం డిజిటలైజేషన్ చేసేందుకు కృషి చేయాలన్నారు. మండలంలోని 40 పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపెయింగ్ కార్యక్రమం జూలై 15 వరకు కొనసాగుతుందన్నారు. ఎన్యుమరేషన్ ఫారం లు రానివారికి ఆయా పోలింగ్ కేంద్రాల పరిధుల్లో ఏర్పాటు చేసిన స్పెషల్ క్యాంపెయింగ్ కేంద్రాల్లో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఫణి రాజకుమారి, డిప్యూటీ ఎంపీడీఓ మెహెతాబ్ యాస్మిన్, ఆర్ఐ ప్రసాద్ ఉపాధి హామీ ఏపీఓ నరసింహులు, వెలుగు ఏపీఎం, బిఎల్ఓ లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి రూ.1 లక్ష విరాళం

**పులివెందుల, జూలై 6, ప్రభాతవార్త :**



పులివెందుల పట్టణ పరిధిలోని బసిరెడ్డిపల్లె గ్రామానికి వెళ్లే మార్గంలో నిర్మాణంలో ఉన్న శ్రీకృష్ణ ఆలయానికి సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామానికి చెందిన యెదుగూరి వాసుదేవ రెడ్డి, నిర్మలా రెడ్డి దంపతులు రూ.1 లక్ష నగదు విరాళంగా అందజేశారు. అనంతపురం జిల్లా మరియు కర్ణాటక రాష్ట్రంలో వివిధ వ్యాపారాలు నిర్వహిస్తున్న ఈ దంపతులు ఆలయ నిర్మాణం సత్వరమే పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షి స్తూ తమ వంతు సహాయంగా ఈ విరాళాన్ని ప్రకటించారు. విరాళం మొత్తాన్ని శ్రీకృష్ణ ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ ఆర్.వి. రమణకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఆర్వి రమణ దాతల ఉదారతను అభినందిస్తూ, వారి సేవాభావం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి దాతకు కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ఐఆర్ గడువు పెంపు ఉండదు

**సిద్దవటం జూలై 6 ప్రభాతవార్త**
ఎస్ఐఆర్ గడువు పెంపు ఉండదని జులై 14 లోగా ఎన్యుమరషన్ ఫాంలను బిఎల్ఓ లు డిజిటలైజేషన్ పూర్తి చేయాలని రాజంపేట సబ్ కలెక్టర్ భావన స్పష్టం చేశారు. సిద్దవటం జెడ్పీ హైస్కూల్ లో సోమవారం సిద్దవటం తహసీల్దార్ విజయ్ కుమార్ ఏర్పాటు చేసిన స్పెషల్ క్యాంపెనింగ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ భావన మాట్లాడుతూ బిఎల్ఓ లు జులై 14 లోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎస్ఐఆర్ విధుల్లో నిర్లక్ష్యం వహించే బిఎల్ఓ లపై చర్యలు తప్పవని హెచ్చరించామన్నారు. బిఎల్ఓ లకు సహాయం చేసేందుకు అంగన్వాడీ టీచర్, ఎస్.హెచ్.జి విఓఏ లను కేటాయించడం జరిగిందన్నారు. రాజంపేట నియోజకవర్గంలో 2 లక్షల 43 వేల 778 ఓటర్లు ఉండగా ఇప్పటి వరకు 53.94 శాతం డిజిటలైజేషన్ ను బిఎల్ఓ లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రజల్లో అవగాహన లేకపోవడంతోనే ఎస్ఐఆర్ ప్రక్రియ ఆలస్యమవుతుందని ఎస్ఐఆర్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఎవరికైనా ఎన్యుమరషన్ ఫాం లు అందకపోతే 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చెయ్యవచ్చునన్నారు. ఏమైన సమస్యలు ఉంటే ఎన్నికల కమీషన్ పోర్టల్ కు ఫిర్యాదు చేస్తే 24 గంటల్లో సమస్య పరిష్కారించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, బిఎల్ఓ లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## జులై 14న కడప కలెక్టరేట్ వద్ద పికెటింగ్‌ను జయప్రదం చేయండి




**మైదుకూరు, జూలై 06, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలకు చేస్తున్న అన్యాయానికి నిరసనగా జులై 14న కడప కలెక్టరేట్ వద్ద జరిగే పికెటింగ్ కార్యక్రమానికి ఉపాధ్యాయులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకొండయ్య పిలుపునిచ్చారు. మైదుకూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎస్టీయూ మెంబర్‌షిప్ క్యాంపెయిన్‌లో భాగంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీఆర్సీ కమిటీని నియమించకుండా కాలయాపన చేస్తున్నారని, దీనివల్ల రాష్ట్ర ఉద్యోగులందరూ మూడు సంవత్సరాల పీఆర్సీ ప్రయోజనాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతవరకు మధ్యంతర భృతి ప్రకటించకపోవడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పదవీకాలంలో ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు తీవ్ర అన్యాయం చేసిందని, కనీసం మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలనూ అమలు చేయలేదని విమర్శించారు. పిల్లలకు పాఠాలు బోధించాలో లేక టెట్ కోసం ప్రిపేర్ అవ్వాలో తెలియక ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, వారికి టెట్ నుంచి విముక్తి కలిగించేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి విద్యా హక్కు చట్టాన్ని పార్లమెంట్ ద్వారా సవరించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, వారికి కూడా ఆప్షనల్ మరియు లోకల్ హాలిడేస్ వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు రామ్మోహన్, మల్లేశ్వర రెడ్డి, కిరణ్ కుమార్, సురేంద్రనాయక్, విజయ నసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు అవగాహన

**కలసపాడు, జూలై 6 ప్రభాతవార్త:**
గ్రామీణ ప్రాంతాల్లో ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యత సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులు కలసపాడు మండల స్థాయిలో ప్రతి పంచాయతీ పరిధిలో గల ఓటర్లను సమావేశం ఏర్పాటు చేస్తున్నామని యస్.ఐ.ఆర్ గురించి ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు యొక్కప్రాముఖ్యతను గుర్తించి ప్రతినిత్యం ఓటర్లను చైతన్యం చేయాలని టీడీపీ సీనియర్ మండల నాయకులు పామూరి బాలిరెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం మండలంలోని రాజుపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని ఓటర్లకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు బాలిరెడ్డి పేర్కొన్నారు. బి.ఎల్.ఏ.పామూరి వెంకట సుబ్బారెడ్డి, బి.ఎల్.ఓ. శ్రీను,పామూరి బాలిరెడ్డి పాలకొలను రమణారెడ్డి, ప్రతాపరెడ్డి, లాక శేఖర్ మరియు టీడీపీ నేతలు కార్యకర్తలు ఓటర్లు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు భరోసా

**సిద్ధవటం జూలై 6 ప్రభాతవార్త**



రాజంపేట ఇంచార్జ్ జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో సిద్ధవటం మండలం టక్కోలి ఎస్సీ కాలనీ ఉండే గంగనపల్లి చెన్నమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 45918 రూ చెక్కును రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నాగ మునిరెడ్డి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని తెలిపారు ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం భరోసాగా నిలిచి వారి ఆర్థిక భారాన్ని తగ్గించే దిశగా నిరంతరం కృషి చేస్తుంది అన్నారు చెక్కును అందుకున్న కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని అమలు చేస్తున్న ఇలాంటి పథకాలు ఎంతోమందికి మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య రమణ పాల్గొన్నారు

## వినతులు స్వీకరించిన తహసిల్దార్

**దువ్వూరు జూలై 06, ప్రభాతవార్త:**
స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి తహసిల్దార్ సునీత వినతి పత్రాలు స్వీకరించారు. ఎక్కువగా ప్రజలు తమకు రీ సర్వేలో కొలతలు తక్కువగా ఉన్నాయని వాటిని సరి చేయాలని, కొద్ది మంది రైతులు పొలాలకు రహదారి లేదని రహదారి ఏర్పాటుకు కొలతలు వేయాలని కోరారు. అలాగే భూ సమస్యలు విద్యార్థుల సర్టిఫికెట్ల కొరకు పలువురు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తామని, వచ్చిన వినతిపత్రాలను సంబంధిత అధికారులకు పంపుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమరనాథ్ రెడ్డి, ఏపీఓ లక్ష్మీనారాయణ, ఏఈ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ప్రక్రియను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**బద్వేలు అర్బన్, జూలై 6, ప్రభాతవార్త**
బద్వేలు పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ యం.కృష్ణ సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి స్థానిక ప్రజలను కలుసుకున్నారు. బీఎల్ఓలు సర్వే నిర్వహిస్తున్నారా, ఓటరు వివరాలు సక్రమంగా నమోదు చేస్తున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో కూడా అధికారులను అడిగి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని తమ ఓటరు వివరాలను సకాలంలో ధృవీకరించుకోవాలని సూచించారు. నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా

**వేంపల్లె జూలై 06 ప్రభాతవార్త**



అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వేంపల్లె సీఐ టి.నరసింహులు వెల్లడించారు. సోమవారం వేంపల్లె పట్టణ శివారు ప్రాంతాల్లో డ్రోన్ కెమెరా నిఘాతో పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీటిని అరికట్టేందుకు డ్రోన్ నిఘా ఏర్పాటు చేశామన్నారు. మట్కా, జూదం, బహిరంగ మద్యం వాటికి దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# పిరయ్య పార్థివ దేహానికి నివాళు

**బద్వేలు అర్బన్, జూలై 6, ప్రభాతవార్త**



బద్వేలు మున్సిపాలిటీ పరిధి సరస్వతి స్కూల్ వీధికి చెందిన శ్రీ యాదళ్ళ పిరయ్య మృతి చెందారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి సోమవారం వారి నివాసానికి చేరుకున్నారు. పిరయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. దివంగత యాదళ్ళ పిరయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. నివాళులర్పించిన వారిలో మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు సుందర్ రామిరెడ్డి, కడప నియోజకవర్గ పరిశీలకుడు సింగసాని గురుమోహన్, బద్వేలు మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వర్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోలిరెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీ రమేష్ బాబు, పార్టీ నాయకులు సత్యనారాయణ, సునీల్, వెంకటేశ్వర్లు, సురేష్ బాబు, శేషయ్య, వీరయ్య, నాగేశ్వరావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

